JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

ప్రభాత

# జయభేరి


ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

మేడ్చల్ - మల్కాజిగిరి । శుక్రవారం 05-09-2025
Medchal - Malkajgiri । Friday 05-09-2025

jayabherinews

సంపుటి : 02 । సంచిక : 100 । పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 100 । Pages : 8 । ₹: 5

సినిమాల కంటే వెబ్ సిరీస్‌ల వైపు ఎక్కువగా అడుగులేస్తున్నారు సమంత. హిందీలో రక్త్ బ్రహ్మాండ్ సిరీస్ చేస్తున్నారిప్పుడు. దీని తర్వాత మరో సిరీస్ కూడా లైన్‌లో ఉంది. మరోవైపు నిర్మాతగానూ కథలు వింటున్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగులో మరో సినిమా నిర్మించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం మా ఇంటి బంగారం నిర్మిస్తూ.. నటిస్తున్నారు స్యామ్. ప్రొఫెషనల్ లైఫ్ కాసేపు పక్కనబెడితే.. పర్సనల్ లైఫ్‌లోనూ చాలా అప్‌డేట్స్ ఇస్తున్నారు సమంత. ముఖ్యంగా బాలీవుడ్ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దుబాయ్ ట్రిప్‌లో ఉన్నారు స్యామ్. ఈ వీడియోను తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసారు సమంత. త్వరలోనే ఈ ఇద్దరూ పెళ్లి చేసుకుంటారనే వార్తలు కూడా వైరల్ అవుతున్నాయి. మొత్తానికి ఇటు పర్సనల్.. అటు ప్రొఫెషనల్ లైఫ్ బానే బ్యాలెన్స్ చేస్తున్నారు సమంత.





భారీ వర్షాలు, వరదల వల్ల నష్టం జరిగిన చోట శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తామని చెప్పారు.

## ధైర్యంగా ఉండండి.. ఆదుకుంటాం

**రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి స్థానికులతో మాట్లాడారు. కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తానని మాటిచ్చారు. వరద నష్టంపై గ్రామాల వారిగా అంచనాలు రూపొందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జీలు, మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులతో పాటు పంట నష్టానికి సహాయం అందిస్తామన్నారు. ఇటీవలి భారీ వర్షా ల కారణంగా కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు.**


**జయభేరి, కామారెడ్డి :**

"వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో వరదల నష్టాన్ని అంచనా వేయాలి. పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు కూడా అంచనాలు రూపొందించాలి" అని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. "వరదల వల్ల ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజలకు అండగా నిలిచారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నిజమైన నాయకుడు. ఎమ్మెల్యే లాగే కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు భారీ వరదను కూడా తట్టుకుని నిలబడి అందర్నీ కాపాడింది. తాత్కాలిక మరమ్మతులు చేశాం. అయితే ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడానికే ఇక్కడికి వచ్చాం. నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం.." అని ముఖ్యమంత్రి బాధితులకు భరోసానిచ్చారు. మొదట తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులతో కలిసి వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలను పరిశీలించారు. వరదల వల్ల లింగంపేటలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి బ్రిడ్జిని పరిశీలించారు. వరదలు వచ్చిన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితులపై అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అక్కడ స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పరిస్థితిని

...మిగతాది 2 లో

## అమల్లోకి కొత్త జీఎస్టీ

### ఏం తగ్గుతున్నాయి.. ఏం పెరుగుతన్నాయి...





**జయభేరి, ముంబై, సెప్టెంబర్ 4:**

ఊహించినట్టుగానే గేమ్‌ఛేంజర్ లాంటి నిర్ణయాలను ప్రకటించింది జీఎస్టీ కౌన్సిల్. రైతులు, సామాన్యమధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగేలా పెను మార్పులకు శ్రీకారం చుట్టింది. ఇప్పటి వరకున్న జీఎస్టీ స్లాబ్స్‌ను ఎత్తేసి.. రెండే రెంటిండిని తెరపైకి తీసుకొచ్చింది. కొత్త జీఎస్టీ స్లాబ్ రేట్లను సెప్టెంబర్ 22నుంచి అమల్లోకి తీసుకురాబోతోంది కేంద్ర ప్రభుత్వం.దేశ ప్రజలకు సూపర్ గుడ్‌న్యూస్ చెప్పింది కేంద్రం. జీఎస్టీ సంస్కరణలకు శ్రీకారం చుట్టిన నరేంద్ర మోదీ ప్రభుత్వం.. నిత్యవసర వస్తువులపై కలలో కూడా ఊహించనివిధంగా పన్నులను తగ్గించింది. కొన్నింటిపై అయితే మొత్తం జీఎస్టీనే ఎత్తేసింది. కేవలం రెండే రెండు స్లాబులను ప్రకటించింది. ఒకటి ఐదు శాతం, రెండోది 18శాతం.. అయితే, లగ్జరీ ఐటెమ్స్‌పై 40 పర్సెంటేజ్ విధించింది.33 ప్రాణాధార ఔషధాలు, లైఫ్‌హెల్త్‌టర్మ్ బీమా పాలసీలు, పర్సనల్‌లైఫ్ ఇన్సూరెన్స్‌లపై పూర్తిగా GSTని ఎత్తేసింది కేంద్రం.

...మిగతాది 2 లో

## ఏపీకి పెట్టుబడుల వరద

### ఆంధ్ర కేంద్రంగా ఐ ఫోన్స్ తయారీ




**జయభేరి, తిరుపతి, సెప్టెంబర్ 4:**

బాబు సీఎంగా ఉంటే అన్నీ అలా అయిపోతాయి అంతే.. ట్రాక్ రికార్డ్ అలా ఉంది మరీ.. కొండలు, గుట్టలున్న బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ లో ఐటీని తీసుకొచ్చి హైదరాబాద్ రూపురేఖలు మార్చిన ఘనత చంద్రబాబుది.. ఐటీని హైదరాబాద్ కు తీసుకొచ్చి ఇప్పుడు తెలంగాణకు ఆయువు పట్టుగా మార్చడంలో బాబు కృషి ఉందనేది అందరి మాట.. ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ ను డెవలప్ చేసిన చంద్రబాబుకు దేశ, విదేశీ దిగ్గజ పారిశ్రామికవేత్తలతో మంచి సత్సబంధాలున్నాయి. ఆ పరిచయాలే నేడు రాజధాని కూడా లేని ఆయువుపట్టులా నిలుస్తున్నాయి.. బాబు చొరవ.. పారిశ్రామికవేత్తల తోడ్పాటుతో ఏపీకి పెట్టుబడులు వరదలా వస్తున్నాయి. పారిశ్రామికవేత్తల అవసరాలకు అనుగుణంగా భూములు, అనుమతులు, ఇతర సదుపాయాలను కల్పిస్తూ..రాయితీలు ఇస్తూ ఏపీని అభివృద్ధి చేయడంలో చంద్రబాబు మళ్లీ నిత్య కృశీవలుడిగా మారుతున్నారు. 70 ఏళ్ల వయసులోనూ కష్టపడుతూ ఏపీకి గొప్ప కంపెనీలను పట్టుకొస్తున్నాడు. తద్వారా ఉద్యోగ, ఉపాధికి బాటలు వేస్తున్నాడు.

...మిగతాది 2 లో

## మరింత చౌకగా పెట్రోల్...




**జయభేరి, మాస్కో, సెప్టెంబర్ 4:**

అట్లాంటిక్ బేసిన్ నుంచి తీసే.. బ్రెంట్ చమురుతో పోలిస్తే దాదాపు 5 డాలర్లు చౌకగా రష్యా చమురు అమ్ముతోంది. దీంతో.. ట్రంప్ బెదిరింపులను పట్టించుకోకుండా.. మనదేశం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తోంది. 2019, 20 ఆర్థిక సంవత్సరంలో భారత్ ముడిచమురు దిగుమతుల్లో రష్యా వాటా కేవలం 1.7 శాతం ఉండగా.. 2024, 25 సంవత్సరంలో ఏకంగా 35.1శాతానికి ఎగబాకింది. పరిమాణం పరంగా చూస్తే.. 2024, 25 ఆర్థిక సంవత్సరంలో భారత్ 245 మిలియన్ మెట్రిక్ టన్నుల(ఎంఎంటీ) ముడిచమురును దిగుమతి చేసుకోగా.. ఇందు లో 88 ఎంఎంటీ ముడిచమురు ఒక్క రష్యా నుంచే రావడం గమనార్హం. అమెరికా ఒత్తిళ్ల మధ్య కూడా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారుగా నిలిచింది. జులైలో దాదాపు 32 వేల కోట్ల మేర విలువైన చమురును భారత్ రష్యా నుంచి కొనుగోలు చేసింది. ఇంధన అవసరాల కోసం భారత్ 85 శాతం మేర దిగుమతులపై ఆధారపడాల్సి వస్తోంది. ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈ సహా దాదాపు 40 దేశాల నుంచి ముడిచమురును సమకూర్చుకుంటోంది. గయానా, బ్రెజిల్, కెనడా వంటి దేశాలు కొత్తగా చేరడంతో భారత్ ఇంధన భద్రత మరింత మెరుగుపడింది. రష్యా ఆయిల్ లేకున్నా భారత్ ఇతర దేశాలతో ఉన్న సంబంధాలతో తన డిమాండ్‌కు సరిపడా ముడిచమురును సమకూర్చుకునే అవకాశం ఉంటుంది.కానీ, ట్రంప్ సుంకాలతో.. ఈ సెప్టెంబర్ నుంచి రష్యా నుంచి మరింత చమురు దిగుమతి చేసుకోవాలని, భారత్ భావిస్తోంది. రష్యా ఒక బ్యారెల్‌పై 2 నుంచి 3 డాలర్ల డిస్కౌంట్ కూడా ఇవ్వటంతో.. భారత్‌కు ఈ కొనుగోళ్లు మరింత లాభదాయకంగా మారనున్నాయి.

**భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామా లేఖను పంపించారు.**



## ఆచితూచి కవిత అడుగులు

**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

హడావిడిగా నిన్న కవితపై గులాబీ పార్టీ సస్పెన్షన్ వేటు విధించింది. సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీందర్రావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి. వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు. తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు. ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు. పైగా భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మేట్ లోనే

...మిగతాది 2 లో

## కుటుంబ రాజకీయాలకు బలేనా

2 లో

## 30 వేల మందితో బందోబస్తు




- **శోభాయాత్రకు ఏర్పాట్లు 30 వేల మందితో బందోబస్తు**
- **మార్గాన్ని పరిశీలించిన కమిషనర్లు, కలెక్టర్, సీవీ ఆనంద్**

**జయభేరి, హైదరాబాద్:**

హైదరాబాద్ మహానిమజ్జనం ప్రశాంతంగా, ఇబ్బందులు లేకుండా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్, పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నిమజ్జన శోభాయాత్ర జరిగే మార్గాన్ని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు, హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతకుముందు బాలాపూర్ గణనాథుడిని దర్శించుకున్నారు. ఉత్సవ సమితి ఛైర్మన్ నిరంజన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. బాలాపూర్ నుంచి మొదలయ్యే శోభాయాత్ర చార్మినార్ సర్కిల్, మొజంజాహి మార్కెట్, తెలుగు తల్లి వంతెన మీదుగా ప్రధాన నిమజ్జన కేంద్రమైన హుస్సేన్ సాగర్‌కు చేరుకోనుంది.

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ధైర్యంగా ఉండండి.. ఆదుకుంటాం

పరిశీలించిన అనంతరం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కామారెడ్డి జీఆర్ కాలనీ సందర్శించిన సందర్భంగా ముఖ్యమంత్రి బాధితులతో మాట్లాడారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, పశుసంపద కోల్పోయిన వారికి సాయం అందించాలని ఆదేశించారు. "భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆస్తినష్టం జరిగినప్పటికీ అప్రమత్తంగా ఉండటం ప్రాణ నష్టం తగ్గించగలిగాం. వరదలు రాగానే క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క, సలహదారు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ షేట్కర్, ఎమ్మెల్యేలను ఆదేశించాను. ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి వంద శాతం ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటాం.." అని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. కామారెడ్డి చేరుకునే సమయంలో ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా జిల్లాలో నష్టపోయిన ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా వీక్షించారు.

## అమల్లోకి కొత్త జీఎస్టీ

అలాగే, స్టూడెంట్స్‌కి అవసరమైన మ్యాప్స్, చార్ట్స్, గ్లోబ్స్, పెన్సిల్స్, షార్ప్‌నర్స్, ఎరైజర్స్, నోట్ బుక్స్‌పై GSTని పూర్తిగా తొలగించింది. గతంలో వీటన్నింటిపై 5నుంచి 12శాతం GST ఉండేది.నిత్యవసరాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ప్యాకేజ్డ్ ఫుడ్, పాల ఉత్పత్తులు, బేబీ కేర్, ఫర్టిలైజర్స్.. ఇలా అనేక వస్తువులపై ఇప్పటివరకు 12 నుంచి 18శాతమున్న GSTని 5శాతానికి తగ్గించింది. ఇందులో హెయిర్ ఆయిల్, టూత్‌పేస్ట్, సబ్బులు, టూత్‌బ్రెష్‌లు, షేవింగ్ క్రీమ్.. బటర్, నెయ్యి, చీజ్, డెయిరీ ప్రొడక్ట్స్, ప్రీప్యాక్డ్ నమ్‌కీన్స్, కాఫీటీ ఉత్పత్తులు.. ప్యాకేజ్డ్ చపాతీ, రోటి, పరోటా.. డ్రై ఫ్రూట్స్ అండ్ నట్స్.. సీఫుడ్.. ఐస్‌క్రీమ్స్, ఫ్రోజెన్ ఫుడ్స్.. ఫ్రూట్ డ్రింక్స్, బేవరేజెస్.. బేకరీ ఉత్పత్తులు, చాక్లెట్స్, పన్నీర్‌చెనా, సాస్ అండ్ సలాడ్స్, జామ్ అండ్ జెల్లీస్, ప్లాంట్ బేస్డ్ మిల్క్.. చిన్నపిల్లలకు వాడే నాప్కిన్లు, డైపర్లు, ఫీడింగ్ బాటిల్స్.. డయాగ్నోసిస్ పరికాలు, మెడిసిన్స్, పరికరాలు, కళ్లద్దాలు.. ట్రాక్టర్ విడిభాగాలు.. సైకిల్స్.. బయో పెస్టిసైడ్స్, బిందు సేద్యం పరికరాలు ఉన్నాయి.ఆ తర్వాత 18శాతం స్లాబ్.. ఇందులో సిమెంట్, టూవీలర్స్ అండ్ త్రీవీలర్స్, చిన్న కార్లు, 350 సీసీ కంటే తక్కువ వాహనాలు, ఏసీలు, టీవీలు, క్లీనింగ్ ఉత్పత్తులు, మానిటర్స్ అండ్ ప్రొజెక్టర్స్ ఇందులో ఉన్నాయి. గతంలో వీటన్నింటిపై 28శాతం GST ఉండగా.. దాన్నిప్పుడు 18శాతానికి తగ్గించారు. ఇక ఫైనల్‌గా 40 పర్సంటేజ్ స్లాబ్.. ఇందులో దాదాపు విలాసవంతమైన వస్తువులను చేర్చింది. 1200 సీసీ దాటిన పెట్రోల్ కార్లు, 1500 సీసీ దాటిన డీజిల్ కార్లు.. పాన్ మసాలా, సిగరెట్, గుట్కా లాంటి పొగాకు ఉత్పత్తులు.. కార్బొనేటెడ్ కూల్‌డ్రింక్స్‌పై అత్యధికంగా 40శాతం పన్ను విధించింది.రైతులు, సామాన్యులను దృష్టిలో పెట్టుకుని నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలకు శ్రీకారం చుట్టామని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఈ జీఎస్టీ సంస్కరణలు.. పౌరుల జీవితాలను మెరుగుపరుస్తుందన్నారు. పేదమధ్యతరగతితోపాటు వ్యవసాయవైద్యరంగాల్లో కొత్త జీఎస్టీ స్లాబ్స్.. గేమ్ ఛేంజర్‌గా మారతాయని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

**ఏం తగ్గుతున్నాయి.. ఏం పెరుగుతన్నాయి.. ఏవి చౌకగా మారాయి?**

**నిత్యావసరాలు:** పనీర్, బ్రెడ్, వెన్న, నెయ్యి వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది. అల్ట్రా హై టెంపరేచర్ పాలు, చెనా వంటి వాటిపై జీఎస్టీ ఉండదు.

**ఆహార పదార్థాలు:** పాస్తా, నూడుల్స్, కార్న్‌ఫ్లేక్స్, బిస్కెట్లు, కేకులు, స్వీట్లు వంటి ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలపై పన్ను 12% నుండి 5%కి తగ్గించారు.

**డ్రై ఫ్రూట్స్:** బాదం, జీడిపప్పు, పిస్తా, ఖర్జూరం వంటి వాటిపై జీఎస్టీ రేటు 12శాతం నుండి 5శాతానికి తగ్గింది.

**వైద్యం – ఆరోగ్య సంరక్షణ:** 33 రకాల మందులు, ఆరోగ్య పరికరాలు, కళ్లద్దాలు, దృష్టి సంబంధిత పరికరాలపై జీఎస్టీ గణనీయంగా తగ్గించారు. ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయడం ఒక పెద్ద ఉపశమనం. ట్రాక్టర్లు, బట్టలు, బూట్లు, పాలరాయి వంటి వాటిపై కూడా పన్ను రేట్లు తగ్గించారు. సెల్‌ఫోన్లపై జీఎస్టీని 28శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఫ్యాన్లు, కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్‌పై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు. సిమెంట్‌పై పన్ను 28శాతం నుండి 18శాతంకి తగ్గించారు. టీవీలు, వాషింగ్ మెషీన్లు, ఏసీలపై గతంలో ఉన్న 28శాతం నుండి 18శాతానకి పన్ను తగ్గించారు. చాలా ఎరువులపై జీఎస్టీని 5శాతానికి తగ్గించారు.

**ఏవి ఖరీదయ్యాయి?**

లగ్జరీ కార్లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. 350 సీసీ కంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న బైక్‌లు, ఇతర లగ్జరీ వస్తువులపై ప్రత్యేక, అధిక స్లాబ్ వర్తిస్తుంది. కార్బొనేటెడ్ కూల్ డ్రింక్స్, జ్యూస్‌లపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. పొగాకు, జర్దా, పాన్ మసాలా, ఫ్లేవర్ ఉన్న ప్యాకేజ్డ్ పానీయాలపై 40శాత పన్ను రేటు విధిపెరగనుంది. ఈ సంస్కరణల ద్వారా ప్రభుత్వం పన్ను వ్యవస్థను సరళీకృతం చేసి, సామాన్యులకు ఉపశమనం కల్పించే ప్రయత్నం చేసింది. ఈ కొత్త మార్పుల వల్ల మార్కెట్‌లో ధరల తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు.

## ఏపీకి పెట్టుబడుల వరద

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల రంగం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. ప్రముఖ సంస్థ హిందాల్కో ఇండస్ట్రీస్ కుప్పంలో రూ. 586 కోట్లతో ఒక అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత ఏంటంటే ఈ యూనిట్‌లో తయారయ్యే అల్యూమినియం ఛాసిస్‌లు నేరుగా ఐఫోన్ తయారీలో ఉపయోగించబడతాయి. దీనితో ఆంధ్రప్రదేశ్ పేరు అంతర్జాతీయ ఐఫోన్ సప్లై చైన్‌లో చేరబోతోందిఈ ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో స్థాపించడం వెనుక వ్యూహాత్మక కారణాలు ఉన్నాయి. కుప్పం భౌగోళికంగా ఒక త్రిరాష్ట్ర కూడలి. ఇది కర్ణాటక, తమిళనాడు సరిహద్దులకు దగ్గరగా ఉండటంతో బెంగళూరు, చెన్నై వంటి నగరాల మౌలిక సదుపాయాలకు సులభంగా అనుసంధానం అవుతుంది. వాస్తవానికి కుప్పం నుండి బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం, బెంగళూరు నగరం నుండి ఎయిర్‌పోర్ట్‌కు ఉన్న దూరం కంటే తక్కువగా ఉంది. ఇది లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గించి, పెట్టుబడిదారులకు ఆకర్షణీయంగా మారింది.ఇప్పటికే బెంగళూరుకు సమీపంలో ఫాక్స్‌కాన్ సంస్థ ఐఫోన్ 17 ఉత్పత్తిని ప్రారంభించింది. ఇప్పుడు కుప్పంలో హిందాల్కో అల్యూమినియం ఛాసిస్ యూనిట్ రావడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తమిళనాడుకర్ణాటక ఈ మూడు రాష్ట్రాల త్రిభుజం, చైనా వెలుపల ఆపిల్‌కి రెండో అతిపెద్ద ఉత్పత్తి కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇది దేశానికి టెక్నాలజీ తయారీలో స్వయంప్రతిపత్తిని పెంచుతుంది.ప్రాజెక్ట్ వల్ల రాబోయే నాలుగేళ్లలో 613 ఉద్యోగాలు సృష్టించబడతాయి. సాధారణ కార్మిక పనులు కాకుండా నైపుణ్యం కలిగిన టెక్నీషియన్లు, ఇంజనీర్లు ఈ ప్రాజెక్టుకు అవసరం. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రాభివృద్ధికి, నైపుణ్య అభివృద్ధికి కూడా తోడ్పడుతుంది.చంద్రబాబు ముందు నుంచి అభివృద్ధి చేయడంలో సిద్ధహస్తుడు. ఆయనకు విజన్ ఉంది. పెట్టుబడిదారులను ఆకర్షించడంలో అందెవేసిన చేయి. హైదరాబాద్ కు ఐటీని తీసుకొచ్చి ఇప్పుడు దేశ జీడీపీలో తెలంగాణను టాప్ స్థానాల్లో నిలిపారంటే అది చంద్రబాబు ఘనతనే. ఇప్పుడు ఏపీకి కూడా వీలైనన్నీ ప్రాజెక్టులు తీసుకొస్తూ అభివృద్ధికి బాటలు వేస్తున్నాడు. ఏపీ ప్రభుత్వం ఈ హిందాల్కో ప్రాజెక్ట్‌ను ఎలక్ట్రానిక్స్ కంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ 202530 కింద ఆమోదించబోతోంది. ఇందులో భాగంగా భూ రాయితీలు, పన్ను సడలింపులు వంటి ప్రోత్సాహకాలు ఉంటాయి. భవిష్యత్తులో మరిన్ని ఎలక్ట్రానిక్స్ దిగ్గజాలు ఆంధ్రప్రదేశ్ వైపు దృష్టి సారించడానికి ఇది దోహదం చేస్తుంది. హిందాల్కోతో పాటు, సైరమా SGS టెక్నాలజీ కూడా రూ. 1,800 కోట్ల పెట్టుబడితో భారతదేశంలోనే అతిపెద్ద ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ , కాపర్ క్లాడ్ లామినేట్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయబోతోంది. ఈ రెండు ప్రాజెక్టులు కలిపి చూస్తే, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో ఒక "కాంపోనెంట్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్"గా రూపాంతరం చెందుతోందని స్పష్టమవుతుంది.ఆంధ్రప్రదేశ్‌కు ఇది కేవలం ఒక పరిశ్రమ కాకుండా ఒక ప్రతిష్ఠాత్మకమైన అవకాశంగా నిలుస్తుంది. ఆపిల్ వంటి ప్రపంచ బ్రాండ్ సరఫరా గొలుసులో భాగం కావడం ద్వారా రాష్ట్రానికి ఒక కొత్త గుర్తింపు వస్తుంది. భవిష్యత్తులో లాజిస్టిక్స్, అసెంబ్లీ , ఇతర సపోర్ట్ సర్వీసెస్ వంటి అనుబంధ పరిశ్రమలు కూడా ఈ ప్రాంతంలో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. కుప్పంలో ప్రారంభమవుతున్న ఈ హిందాల్కో యూనిట్ ఆంధ్రప్రదేశ్‌కి టెక్నాలజీ తయారీ ప్రపంచంలో ఒక బంగారు ద్వారంగా మారనుంది. ఫాక్స్‌కాన్, హిందాల్కో, సైరమా SGS వంటి ప్రాజెక్టులు కుప్పాన్ని భవిష్యత్తులో దక్షిణ భారతదేశ సిలికాన్ వ్యాలీగా మార్చే అవకాశం ఉంది.

# కుటుంబ రాజకీయాలకు బలేనా

**రాజకీయం.. దాని పేరే రాజకీయం. ఎన్నో యుగాలుగా ఈ రాజకీయం రాజ్యమేలుతూ వస్తోంది. ఆధిపత్యం కోసం.. అధికారం కోసం నడిచే సమరమే రాజకీయం. ప్రజలకు సేవ చేయాలనుకునేవారు రాజకీయాల్లోకి వస్తారు. కానీ ఒక్కొక్కరిది ఒక్కో మార్గం. మనుషులను, వ్యవస్థలను, చివరకు కుటుంబాలను అడ్డగోలుగా చీల్చేస్తుంది రాజకీయం. అలనాటి గాంధీ కుటుంబం నుంచి.. తాజాగా నేటి కేసీఆర్ కుటుంబం వరకు రాజకీయ చీలికలు కొనసాగుతూనే ఉన్నాయి.**




తెలంగాణలో ప్రస్తుతం బీఆర్ఎస్ నుంచి కల్వకుంట్ల కవిత సస్పెండ్ కావడంతో దేశవ్యాప్తంగా చర్చ నడుస్తోంది. తెలుగు నాట నందమూరి తారక రామారావు, చంద్రబాబు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుటుంబాల్లో సైతం చీలిక వచ్చిన విషయాన్ని ఎక్కువ మంది ప్రస్తావిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, బిఆర్ఎస్ కు దగ్గర సంబంధాలు ఉన్నాయి. ఆ రెండు పార్టీలకు ఉమ్మడి ప్రత్యర్థి చంద్రబాబు. ఆపై కాంగ్రెస్ పార్టీ అంటే విపరీతమైన ద్వేషం. బిజెపి విషయంలో సరైన స్టాండ్ లేదు. తమ సొంత రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీ పడ్డారన్న విమర్శ అటు కెసిఆర్, ఇటు జగన్మోహన్ రెడ్డి లపై ఉంది. ముందుగా కేసిఆర్ అధికారానికి దూరమయ్యారు. తరువాత జగన్మోహన్ రెడ్డి వంతు వచ్చింది. రాజకీయంగా ఇద్దరి పరిస్థితి గడ్డు స్థితిలో ఉంది. పైగా సమీప బంధువులు, కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలా సొంత కుటుంబ సభ్యులే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నారు. అయితే తాజాగా తెలంగాణలో సొంత కుటుంబ సభ్యులపై విమర్శలు చేశారు కేసీఆర్ కుమార్తె కవిత. అయితే ఏపీలో సైతం జగన్మోహన్ రెడ్డి సోదరి షర్మిల సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. దీంతో ఆ రెండు పార్టీల మధ్య భావ సారూప్యత కొనసాగుతోంది.తెలంగాణలో కెసిఆర్ కుమార్తె సొంత పార్టీ నుంచి బహిష్కరణకు గురయ్యారు. ఆమె అదే పార్టీకి చెందిన తమ సమీప బంధువు హరీష్ రావు, సంతోష్ రావులపై సంచలన ఆరోపణలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. దీంతో ఆమె పై సస్పెన్షన్ వేటు పడింది. ఆమె సైతం తాను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించారు. అయితే గత కొంతకాలంగా ఆమె సొంత కుటుంబ సభ్యులపై విరుచుకుపడుతున్నారు. అయితే హరీష్ రావు తో పాటు సంతోష్ రావులపై విమర్శలు చేయడంతో ఆమె అసలు అజెండా బయటపడింది. వారిద్దరి కారణంగానే ఆమె గత కొద్ది రోజులుగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఏపీలో సైతం హరీష్ రావు మాదిరిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవినాష్ రెడ్డి రూపంలో ప్రతి బంధకం ఏర్పడింది. తెలంగాణలో కెసిఆర్ ను అడ్డం పెట్టుకొని హరీష్ రావు భారీ అవినీతికి తెర తీసారని కవిత చెబుతున్నారు. అదే మాదిరిగా ఏపీలో సైతం అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిని అడ్డం పెట్టుకొని హత్య రాజకీయాలకు పాల్పడ్డారని షర్మిల ఆరోపిస్తున్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో అవినాష్ రెడ్డి ప్రధాన నిందితుడని.. ఆయనను జగన్మోహన్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నారని 1995లో ప్రత్యేక పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీలో తిరుగుబాటు జరిగింది. చంద్రబాబు చేతిలోకి తెలుగుదేశం పార్టీ వచ్చింది. అయితే ఎన్టీఆర్ మరణానంతరం నందమూరి హరికృష్ణ టిడిపి నుంచి సస్పెండ్ అయ్యారు. ఏకంగా హరికృష్ణ చంద్రబాబు నాయకత్వాన్ని సవాల్ చేశారు. దీంతో ఆయనపై బహిష్కరణ వేటు పడింది. అటు తరువాత అన్న తెలుగుదేశం పార్టీని స్థాపించారు హరికృష్ణ. కానీ అనుకున్నంతగా సక్సెస్ కాలేకపోయారు. దీంతో తన పార్టీని తెలుగుదేశం పార్టీలో విలీనం చేయవలసి వచ్చింది.కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఏపీలో అధికారంలోకి రావడంతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు దోహదపడ్డారు. కానీ వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేశారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆ పార్టీకి అండదండగా నిలిచారు రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిల. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత షర్మిలకు తగినంత ప్రాధాన్యం దక్కలేదు. దీంతో ఆమె పార్టీ నుంచి బయటకు వెళ్ళిపోయారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఏపీ అధ్యక్షురాలుగా మారారు. సోదరుడు జగన్మోహన్ రెడ్డి పైనే కాలు దువ్వుతున్నారు.తెలంగాణ తెచ్చిన నేతగా గుర్తింపు పొందారు కల్వకుంట్ల చంద్రశేఖర రావు. తెలంగాణకు తొలిసారిగా ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి అధికారంలోకి వచ్చారు. కానీ 2023 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. అప్పటినుంచి ఆ పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఇప్పుడు పార్టీ లైన్ దాటిన ఆయన కుమార్తె కవిత సస్పెన్షన్కు గురయ్యారు. కెసిఆర్ కుమార్తెగా, ఉద్యమ నాయకురాలిగా పార్టీలోకి వచ్చారు. గత కొన్ని రోజులుగా సొంత పార్టీపై, పార్టీ నేతలపై చేస్తున్న కామెంట్లు తీవ్ర వివాదాస్పదంగా మారుతున్నాయి. తాజాగా హరీష్‌రావు, సంతోష్ రావులపై కవిత చేసిన కామెంట్స్ దుమారానికి కారణం అయ్యాయి. దీంతో కెసిఆర్ ఆదేశాల మేరకు ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అయితే గత నాలుగు దశాబ్దాలుగా తెలుగు రాజకీయాలను ప్రభావితం చేసిన నేతల కుటుంబాల్లో.. రాజకీయ చీలికలు సర్వసాధారణంగా మారాయి. తద్వారా కుటుంబ రాజకీయాల మూలంగానే రెండు రాష్ట్రాల్లో రెండు పార్టీలు నష్టపోయాయి అన్న విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. కుటుంబ రాజకీయాలు మూలంగానే ప్రత్యర్థులకు అవి వరంగా మారాయి అని టాక్ వినిపిస్తోంది.

## ఆచితూచి కవిత అడుగులు

రాజీనామా లేఖను పంపించారు.వాస్తవానికి పార్టీకి, శాసనమండలి సభ్యత్వానికి కవిత రాజీనామా చేస్తారని ముందుగా ఊహించిందే. అయితే ఇందులో అసలైన సంచలనం ఏంటంటే.. పార్టీ పేరును కవిత ప్రకటించకపోవడం.. బుధవారం నాటి విలేకరుల సమావేశంలో కవిత తన రాజకీయ పార్టీ పేరును ప్రకటిస్తారని.. తన రాజకీయ కార్య క్షేత్రాన్ని వివరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ అలా కాకుండా కవిత పార్టీ విషయంలో.. తన రాజకీయ విషయంలో ఇప్పటికీ సస్పెన్స్ కొనసాగిస్తూనే ఉన్నారు. కాకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆమె కార్యక్రమాలు నిర్వహిస్తారని కార్యకర్తలు చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసినప్పటికీ.. శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ చివర్లో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారుఈ ప్రకారం చూసుకుంటే ఆమె పార్టీ ఏర్పాటు విషయంలో కాస్త నిదానాన్ని పాటించే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు కొన్ని విషయాలలో వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తుందని సమాచారం. కొద్దిరోజుల పాటు నిశ్శబ్దంగా ఉండి.. జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి.. ఆ తర్వాత దీపావళి నాటికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ఆమె అనుచరులు అంటున్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే.. ఈలోపు పార్టీ అధిష్టానం ఆమె మీద ఉన్న ఆగ్రహాన్ని తగ్గించుకుంటే.. మళ్లీ భారత రాష్ట్ర సమితి కండువాను కవిత కప్పుకుంటారని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పార్టీ పేరును ప్రకటించకుండా.. తన రాజకీయ క్షేత్రాన్ని వెల్లడించకుండా కవిత సస్పెన్స్ కొనసాగిస్తున్నారు. అయితే ఇది ఎక్కడ వరకు వెళ్తుంది.. ఎంతవరకు దారి తీస్తుంది.. అనే ప్రశ్నలకు మాత్రం త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## 30 వేల మందితో బందోబస్తు

ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు చేయాల్సిన ఏర్పాట్లు, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, భద్రతా చర్యలపై అధికారులు చర్చించారు. నిమజ్జన పర్వం ప్రశాంతంగా జరిగేలా భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని సీవీ ఆనంద్ తెలిపారు. 30 వేల మంది పోలీసులు బందోబస్తులో ఉంటారని పేర్కొన్నారు. కాగా, సెప్టెంబరు 2వ తేదీ వరకు గ్రేటర్ పరిధిలో 1,21,905 విగ్రహాల నిమజ్జనం జరిగిందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జీహెచ్ఎంసీ పేర్కొంది. అత్యధికంగా కూకట్‌పల్లి జోన్‌లో 41 వేలకుపైగా, శేరిలింగంపల్లిలో 21 వేలకుపైగా విగ్రహాల నిమజ్జనం జరిగింది. అత్యల్పంగా చార్మినార్‌లో 6,254 విగ్రహాలు గంగ ఒడికి చేరాయి.

**నిమజ్జనానికి ఆర్టీఏ వాహనాలు:** మహా నిమజ్జనం నేపథ్యంలో రవాణా శాఖ వాహనాలను అందుబాటులోకి తీసుకు వచ్చింది. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సిఫారసు మేరకు స్థానిక రవాణా శాఖ కార్యాలయాల్లో నిర్వాహకులకు వాహనాలు సమకూరుస్తారు. నేరుగా ఆర్టీఏ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా అందుబాటులో ఉన్న వాహనాలను పంపుతామని ఓ అధికారి తెలిపారు. ఇప్పటి వరకు 1500లకుపైగా అభ్యర్థనలు వచ్చాయని తెలిపారు. ట్రయిలర్,టస్కర్ల అద్దె రూ.33 వేలు కాగా, హెచ్‌జీవీ, ఎంజీవీ, ఎల్‌జీవీ వాహనాలకు రూ.1000 నుంచి రూ.4500గా నిర్ణయించారు. ఇంధనం, డ్రైవర్, క్లీనర్ల బత్తా అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

**ప్రభుత్వ శాఖల సమీక్ష:** భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బుధవారం రాత్రి ప్రభుత్వ శాఖల అధికారులతో సీపీలు సమీక్ష నిర్వహించారు. సమావేశంలో భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావినూతల శశిధర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సామూహిక వినాయక నిమజ్జనోత్సవానికి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రానున్నారని తెలిపారు. రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు మాట్లాడుతూ. గతేడాది 13,250 విగ్రహాల నిమజ్జనం జరగగా ఈ సంవత్సరం ఇప్పటికే 11,700 జరిగాయని తెలిపారు. సామూహిక వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి సూచించారు.



## ఐపీఎల్ టికెట్లపై 40శాతం జీఎస్టీ

**జయభేరి, హైదరాబాద్ సెప్టెంబర్ 4:** విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై ఏకంగా 40శాతం పన్ను విధించాలని జీఎస్టీ మండలి నిర్ణయించింది.ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL) వంటి క్రికెట్ ఈవెంట్లపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది. ఇకపై ఐపీఎల్ స్పోర్ట్స్ ఈవెంట్ల టికెట్ల విక్రయాలపై 40శాతం జీఎస్టీ విధించనున్నారు. దాంతో టికెట్ ధరలపై ప్రత్యక్షంగా ప్రభావం చూపుతుంది. దాంతో ప్రేక్షకుల జేబులపై అదనపు భారం పడే అవకాశం ఉంది.

అయితే, 40శాతం రేటు ఐపీఎల్ వంటి ఈవెంట్లకు మాత్రమే వర్తించనున్నది. మరోవైపు, గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌లపై ఈ భారీ పన్ను విధించే అవకాశం లేదు. గుర్తింపు పొందిన స్పోర్ట్స్ ఈవెంట్‌కు టికెట్ రూ.500 వరకు ఉంటే.. గతంలో మాదిరిగానే జీఎస్టీ ఉండదు. రూ.500 కంటే ఎక్కువ ధర ఉన్న టిక్కెట్లపై 18 శాతం చొప్పున జీఎస్టీ కొనసాగుతుంది. అంటే, జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన క్రీడా టోర్నమెంట్ల ప్రేక్షకులపై ఎటువంటి అదనపు భారం ఉండబోదు.

**ఆ ఆటలపై కఠినంగా ప్రభుత్వం..**

బెట్టింగ్, జూదం, లాటరీ, గుర్రపు పందెం, ఆన్‌లైన్ మనీ గేమింగ్ వంటి కార్యకలాపాలను 40 శాతం పన్ను పరిధిలోకి తీసుకురావాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ఈ రంగాల వ్యాపారాన్ని ప్రభావితం చేయడమే కాకుండా ప్రభుత్వానికి అదనపు ఆదాయం సమకూరనున్నది. అయితే, జీఎస్టీ స్లాబ్‌లో మార్పుల కారణంగా ఐపీఎల్ వంటి ఫ్రాంచైజ్ ఆధారిత ఈవెంట్‌లు ఖరీదైనవి మారనుండగా.. గుర్తింపు పొందిన ఈవెంట్లలో పాల్గొనే ప్రేక్షకులకు మాత్రం ఉపశమనం కలుగనున్నది. ఈ నిర్ణయం ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే దిశగా ఒక కీలకమైన అడుగు అని నిపుణులు భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలంలో, ప్రేక్షకుల భాగస్వామ్యం, ఐపీఎల్‌లాంటి ఈవెంట్ల ప్రజాధారణపై ప్రభావం కనిపిస్తుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన నాపై నిందలా..!

- కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేయడం మానుకోవాలి
- ఎవరు ఏంటో ప్రజలకు తెలుసు
- నా ఆస్తులు ఎమ్మెల్యే కాకముందు సంపాదించినవి
- ఏ కమిటీ వేస్తావో వెయ్యి నీ, నా ఆస్తులు పరిశీలిద్దాం
- ఎమ్మెల్యే శంకర్ పై మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఫైర్




జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 04 :

ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన నాపై అనవసరమైన దుష్ప్రచాలు చేయడం మానుకోవాలి. నేను సంపాదించిన ఆస్తులు ఎమ్మెల్యే కాక ముందే ఉన్నాయని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే అంజయ్యలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకర్ అనవసరమైన ఆరోపణ చేయడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. నేను ఎమ్మెల్యే కాకముందే నాకు ఆస్తులు ఉన్నాయని ఎమ్మెల్యే శంకర్ నా పై అనవసరంగా కోట్లు సంపాదించానని, ఆస్తుల గురించి మాట్లాడడం అబండాలు వేయడం సరి కాదని అన్నారు.
ఎమ్మెల్యే కాకముందు! అయిన తర్వాత శంకర్ ని, నా ఆస్తులు ఎంతో చూద్దాం...?
ఎమ్మెల్యే కాకముందు నీ ఆస్తులు ఎంత ఉండే..?
ఇప్పుడు నీ ఆస్తులు ఎంతో తేల్చుకుందాం! ఏ కమిటీ వేస్తావో వెయ్యి అన్నిటికి సిద్ధమే. ప్రజల సొమ్ము దుర్వినియోగం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు ఏదైనా తెలుసుకుని మాట్లాడాలి పబ్లిసిటీ కావాలి అని ఇతరులపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకునేది ఏమీ లేదు. కూడా చట్టాలు తెలుసు అనవసర మైన మాటలు మాట్లాడితే ఖబర్దార్. నాతో నిందలు మాని ప్రజల అభివృద్ధికి పని చేస్తే మంచిది. ప్రజలు అధికారం ఇచ్చారని విచ్చలవిడిగా రెచ్చిపోయి రెచ్చగొట్టే మాటలు మాట్లాడితే ఊరుకోము అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎమ్మెల్యే శంకర్ పై ధ్వజమెత్తారు..
నా కుమారులు అందరిలా కష్టపడి వ్యాపారం చేసుకొని సంపాదించుకున్నారు..
నేను మొదటి నుండి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ప్రోత్సాహం ఇవ్వనని, నేను నా కుమారులను ఎప్పుడు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ప్రోత్సహించలేదని, అందరూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్లు నా కుమారులు కూడా చేసి ఉండవచ్చని అందులో ఏమైనా తప్పు ఉంటే దానికి సంబంధించి మీరు కోర్టుకు కూడా వెళ్లవచ్చని, నేను ఎప్పుడూ వారికి ఒక రూపాయి ఇచ్చింది లేదని, సహకరించింది లేదని, నా పెద్ద కుమారుడు హైదరాబాద్లో వ్యాపారం చేసి 20 సంవత్సరాల క్రితమే రెండు ఇండ్లు కొన్నాడని, ఇప్పుడు ప్రెస్ మీట్ పెట్టిన స్థలం కూడా నేను ఎమ్మెల్యేగా కాకముందే కొన్నామని, ఇంతకుముందు కూడా హైదరాబాద్ కు సంబంధించిన కొంతమంది నా దగ్గరికి వచ్చి మా వ్యవసాయ పొలం గురించి అమ్మకపు ప్రస్తావని తీసుకువస్తే కూడా దానిని నేను ఖరాఖండిగా ఖండించానని, భూమిలో కనీసం కట్టెలైనా పెరిగితే పక్కనే ఉన్న జెపి దర్గాకు వెళ్లి అమ్ముకోవచ్చని జీవితం గడపవచ్చని నా కుమారులకు తెలిపానని స్పష్టం చేశారు.
తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఇతర పార్టీల ఏ రాజకీయ నాయకులను కూడా ఎన్నడూ విమర్శించింది లేదని, రాజకీయాలకు సంబంధించి ఇప్పుడు వ్యక్తిగత విమర్శలకు తావివ్వని, ఏదైనా ఉంటే పార్టీల పరంగా చూసుకుంటామని, దిగజారుడు రాజకీయాలు తాను ఎన్నడూ చేయలేదని, ఎవ్వరిని ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేదని, చాతనైనంత వరకు చాలామందికి సహాయం చేశా తప్పితే ఎవరి దగ్గర అక్రమంగా లాక్కున్నది ఏమీ లేదని, తాను కమిషన్లకు కక్కుర్తి పడే నాయకుడిని కాదని, ఎవరైనా అలాంటివి నిరూపిస్తే ఏ శిక్ష కైనా సిద్ధమేనని, ఎవరు ఎంత సంపాదించారో, ఎంత సంపాదిస్తున్నారో ప్రజలకు నిజం తెలియాలంటే ప్రభుత్వ రంగ సంస్థలైన ఈడి లేదా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడానికి నేను రెడీగా ఉన్నానని, లేదంటే మనం నిజాయితీగా నమ్మి భక్తితో పూజించే ఎలికట్ట భవనమ్మ గుడి దగ్గర నైనా, రామేశ్వరం రామలింగేశ్వర స్వామి గుడిలోనైనా ప్రమాణం చేద్దామని అప్పుడే అన్ని నిజాలు ప్రజలకు తెలుస్తాయని అన్నింటికీ నేను సిద్ధం మరి మీరు సిద్ధమా అని సవాల్ చేశారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పేరూరు ఎస్సై కృష్ణ

జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 4 :

వాజేడు మండల కేంద్రంలో పేరూరు పంచాయతీ పరిధిలో చిన్న గొల్లగూడెం గ్రామంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల మహోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా పేరూరు ఎస్సై కృష్ణప్రసాద్ పాల్గొని గణనాథునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్సై కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ వినాయకుడి ఆరాధనతో సకల అవరోధాలు తొలగిపోయి ప్రజలందరూ ఆయురారోగ్యలు ఐశ్వర్యాలు కలిగి ఉండాలని కోరుకుంటున్నామన్నారు. నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. పిల్లలు పెద్దలు మహిళలు భక్తులందరూ అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## పరవాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో టీచర్స్ డే వేడుకలు



జయభేరి, పరవాడ:

పరవాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో టీచర్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయ తర సిబ్బంది ప్రిన్సిపల్ మద్దిలి వినోద్ బాబుని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు అందరు కూడా విద్యార్థులను ఉద్దేశించి వారికి తగు సూచనలు ఇవ్వడం జరిగినది ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్ బాబు మాట్లాడుతూ గురువుకి ఎంతో ప్రాముఖ్యమైనటువంటి విశిష్టత సంఘంలో ఉందని దానిని నిలుపుకోవాలని ఎటువంటి పరిస్థితుల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వారికి కావాల్సినటువంటి విద్యాబుద్ధులు నేర్పాలని హితవు పలికారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మద్దిలి వినోద్ బాబు మిక్కిలి సంతోషించి విద్యార్థులందరినీ కూడా ఆశీర్వదించడం జరిగినది ఈ సంవత్సరం స్టేట్ ఫస్ట్ ర్యాంకు మన పరవాడ కళాశాలకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ



జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 04:

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో వినాయక మండపం వద్ద వినాయకునికి మాజీ సర్పంచ్ సొక్కుల మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూక్య సంతోష్ నాయక్, జూపల్లి గౌరీనాథ్, గురు శ్రీశైలం, పొంగల బాలకృష్ణ, సుగ్రీవ చారి, జూపల్లి రాజు, గురు మల్లేష్, ధరావత్ శివ నాయక్, జాగిల్లపురం సతీష్, గురు వంశీ, గురుమూర్తి, అల్వాల మహేష్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 6న హైదరాబాద్ కు షా

జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 4:

సెప్టెంబర్ 6వ తేదీన గణేష్ నిమజ్జన శోభాయాత్రకు ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాబోతున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1.10కి బేగంపేట్ ఎయిర్ పోర్టు చేరుకుంటారు. అక్కడ నుంచి పక్కనే ఉన్న ఐటీసీ కాకతీయ హోటల్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి 3 వరకు బీజేపీ నేతలతో కీలక సమావేశం నిర్వహిస్తారు.మధ్యాహ్నం 3 గంటల తర్వాత హోటల్ లోనే ఏర్పాటు చేసిన 48 ఏళ్ల భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి ప్రస్థానం ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.10 నుంచి 5 వరకు ఎంజే మార్కెట్ వద్ద నిమజ్జన శోభాయాత్రలో పాల్గొంటారు. గంగమ్మ ఒడికి తరలివస్తున్న గణనాథులకు స్వాగతం పలికి ప్రసంగిస్తారు. తిరిగి 5 గంటల తర్వాత బేగంపేట్ ఎయిర్ పోర్టు నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.భాగ్యనగర గణేశ్ ఉత్సవ సమితి ఆహ్వానం మేరకు అమిత్ షా హైదరాబాద్ వస్తున్నా.. తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక తర్వాత తొలిసారి రాష్ట్రానికి రానుండటంతో కొన్ని సరిచేయాల్సిన కొత్త లెక్కలు ఉన్నాయని షా భావిస్తున్నారట. అందుకే బీజేపీ నేతలకు ఈ పర్యటనలో గంటసేపు టైమ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాషాయదళంలోని అంతర్గత కలహాలు పార్లమెంట్ సమావేశాల సమయంలోనే అధిష్ఠానం దృష్టికి చేరడంతో వాటికి ట్రీట్‌మెంట్ ఇస్తారని నేతలు అనుకుంటున్నారు.రాష్ట్రంలో ఇటీవల పరిణామాలు, కాళేశ్వరం కేసు సీబీఐకి అప్పగింత వ్యవహారం, వరదల నష్టాలు, కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా రాష్ట్ర కమిటీ ఏర్పాటు కోసం ఇప్పటికే ఒకసారి ఢిల్లీ వెళ్లి వచ్చి రాంచందర్ రావుకు ఈ టూర్ లో జాబితాపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నేతల మధ్య సమన్వయ లోపం, ఇంటర్నల్ వార్ పై వార్నింగ్ ఇచ్చే అవకాశం లేకపోలేదన్న చర్చ జోరుగా సాగుతోంది.తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సహా స్థానిక సంస్థల ఎన్నికలకు యంత్రాంగం సిద్ధమవుతున్న వేళ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంపై రాష్ట్ర నాయకులకు అమిత్ షా దిశానిర్దేశం చేయనున్నారు. టీబీజేపీ నయా చీఫ్ రాంచందర్ రావు నేతల నుంచి అందుతున్న సహకారం, పార్టీ పరిస్థితి, అందిపుచ్చుకోవాల్సిన అవకాశాలపై అమిత్ షా పక్కా ప్రణాళికలతో నేతలకు మాస్టర్ ప్లాన్ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ సిగ్నల్ ఇస్తే నిమజ్జనం తర్వాత కొత్త టీమ్ ను రాంచందర్ రావు ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది.



## జిల్లాస్థాయి ఉపాధ్యాయుల పురస్కారానికి ఎంపిక

జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 04:

సుదీర్ఘకాలం విద్యారంగానికి చేసిన సేవలను గుర్తించి యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, నాగాయపల్లి తండాలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సంకేపల్లి సంపత్ రెడ్డి లకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎంపికైనారు. ఈ సందర్భంగా పిఆర్టియు టీఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు భాషెట్టి విష్ణు మాట్లాడుతూ మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారం రావడం సంతోషకరమైన విషయమని వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.



## ఏడుపాయల ఆలయంలో కొనసాగుతున్న వరద

జయభేరి, మెదక్:

ఏడుపాయల శ్రీ వనదుర్గా భవాని దేవస్థానం వద్ద మంజీరా వరద ఉధృతి కొనసాగుతోంది. సింగూర్ ప్రాజెక్టు 3 గేట్ల ద్వారా 31 వేల క్యూసెక్కులు వరద నీరు దిగువకు వస్తోంది. 22 రోజుల నుండి రాజగోపురం లో అమ్మ వారి కి ఆలయ అర్చకులు పూజలు నిర్వహిస్తున్నారు.

## సొసైటీ చేస్తున్న సేవలు అభినందనియం

- పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



జయభేరి, దేవరకొండ :

పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ ద్వారా చేస్తున్న సేవలు అభినందనియం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ పల్లా నర్సిరెడ్డి 30వ వర్ధంతి కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్న పల్లా నర్సిరెడ్డి స్థూపానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ ద్వారా పేద ప్రజలకు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని ఆయన కోరారు.అందరితో స్నేహంగా ఉండి, గౌరవమైన స్థానాన్ని సంపాదించుకున్న మహోన్నతమైన వారు పల్లా నర్సిరెడ్డి అని ఆయన కొనియాడారు. అనంతరం పడమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్ యూనిఫాంలను మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ చేతుల మీదుగా అందజేశారు. PNR సొసైటీ అధ్యక్షుడు పల్లా శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో PACS చైర్మన్ పల్లా ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు TVN రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, సంకు కొండల్ రెడ్డి, కశిరెడ్డి రవీందర్ రెడ్డి, నాగవరం మహేష్ రావు, మాజీ ఎంపీటీసీ కొమ్ము రామస్వామి,మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాదరి యాదయ్య,శ్రీదర్ రెడ్డి, పల్లా అల్వాల్ రెడ్డి, పల్లా చెన్న రెడ్డి, పల్లా శ్రీనివాస్ రెడ్డి, పల్లా జగత్ రెడ్డి, రాజి రెడ్డి, పాత్లవతు దాస్రు నాయక్, రేపాని ఇద్దయ్య, రమావత్ తులిసిరం,నాగవరం వెంకటేశ్వర్ రావు, సైదులు, నర్సింహ, ప్రకాష్ రావు, దేవేందర్, శ్రీను, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

- గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమండపం, ఆర్చి తదితర పనులపై చర్చ.
- ఆలయ పున:ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..
- కొడవటంచ ఆలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం..



జయభేరి, జయశంకర్ భూపాలపల్లి:

కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్ధమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పున:ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.
దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్ధ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# ఎస్టీ జాబితా నుంచి లంబాడీలను తొలగించాలి

- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,మాజీ ఎంపీ సోయం బాబురావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోము
- గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం. ప్రతాప్



**జయభేరి, వెంకటాపురం, సెప్టెంబర్ 4 :**

లంబాడీలు ఆదివాసీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని గొండ్వాన సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ అన్నారు.మండల కేంద్రంలో జరిగిన గొండ్వాన సంక్షేమ పరిషత్ అత్యవసర సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. 1950 ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నందు సుగాలిలు ప్రకాశం గుంటూరు జిల్లాలో మాత్రమే ఉండేవారనీ లంబాడి వర్గానికి చెందిన ఎవరు లేరని అన్నారు. 1956 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుగాలీ లు మాత్రమే ఉన్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో లంబాడీలు డీనోట్ పై ట్రైబల్స్ గా మాత్రమే పేర్కొన్నారు.ఎస్టి హోదా లేదని తెలిపారు. 1976 భారత పార్లమెంట్ అమెండ్మెంట్ యాక్ట్ 108 అనుసరించి, భారతదేశ వ్యాప్తంగా పార్లమెంట్, లోక్ సభ ఎస్సీ ఎస్టీ సీట్లను పెంచుట కొరకు చర్చ జరిగిందని అన్నారు. ఏదైనా కులం ఒక ప్రాంతంలో ఉండి వేరొక ప్రాంతంలో అదే కులంలో లేక పోతే ఆ కులాలకు ప్రాంతం యొక్క రిజర్వేషన్ వర్తించదని తెలిపారు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు లంబాడాలకు ఎస్టి హోదా కల్పించే క్రమంలో నోటిఫికేషన్, ప్రజాభిప్రాయ సేకరణ కూడా పాటించలేదని అన్నారు. లోక్ సభ, రాజ్యసభ నందు చేర్చలేదనీ కమిషన్ రిపోర్టు కూడా లేదనీ. కానీ అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జివో 149 ద్వారా కలిపినట్లు చూపిస్తుందనీ ఇది ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు. 2003లో సుగాలి, బంజారా, లంబాడాలను కలిపినట్లుగా మరల చూపించి, లంబాడాలను 1976 లోనే కలిపినట్లయితే మరల కలపవలసిన అవసరం ఏం వచ్చిందనీ సూటిగా ప్రశ్నించారు. కానీ ఆర్టికల్ 342 ప్రకారంగా లీగల్ ప్రాసెసింగ్ జరగలేదనీ. ఏ పార్లమెంటు బిల్ లో మిమ్మల్ని కల్పినట్లు ఉందో చూపించాలని ఏద్దేవ చేశారు. ఇలా కలిపిన క్రమంలోనే విచ్చలవిడిగా లంబాడీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలోకి వలసలు పెరిగాయని అన్నారు. 1971లో ఆదివాసి జనాభా చూస్తే 2,85,226 ఉండేవారని, లంబాడాలు 1,32,464 ఉన్నారని తెలిపారు.2021 నాటికి ఆదివాసులు 9 లక్షలు పైన ఉంటే లంబాడాలు 40 లక్షలు ఉన్నారు.దీనిని బట్టి ఎస్టీ రిజర్వేషన్ కోసం ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఓసి,బిసి లంబాడాలందరూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోకి చొరబడి వచ్చినారని స్పష్టంగా తెలుస్తుందనీ అన్నారు.లక్షలు లక్షలు ఎలా పెరుగుతారన్నారు. ఆదివాసి ఉద్యమ నాయకులు మాజీ ఎంపీ సోయం బాబురావుకి సోయీ లేదంటావా! ఆయనకు సోయీ ఉంది కాబట్టే దొడ్డిదారి దొంగలను తన తెలివితోటి ST జాబితా నుండి తొలగించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. కచ్చితంగా తొలగించబడతారు అతి తొందరలోనే కాసుకోండి చూద్దాం.! మా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కి తెలివి లేదంటావా! రాజ్యాంగ బద్ధంగా అన్ని డాక్యుమెంట్లను తీసుకొని, మీరు ఎస్టీ జాబితాలోకి పార్లమెంట్ ద్వారా రాలేదని స్పష్టంగా తెలుసుకొని తన తెలివితేటల తోటి మీ భర్తం పట్టడానికే సుప్రీంకోర్టులో కేసు వేశారు? చూద్దాం మీ అక్రమ ఆగడాలు ఎంతకాలం కొనసాగుతాయో? దొడ్డిదారి దొంగల తాటాకు చప్పట్లకు ఎవరు భయపడరని, మళ్లీ ఆదివాసి గుడాల నుండి లంబాడా ఉద్యోగులం దర్నీ పారదోలడానికి సంసిద్ధంమవుతున్నామని హెచ్చరించారు ఈ సమావేశంలో అడివాసియులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువాలతో సత్కారం



**జయభేరి, కొండ మల్లేపల్లి :**

కొండమల్లేపల్లి లోని బాలుర ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి తదనంతరం విద్యార్థులకు పెన్నులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చొల్లేటి భాస్కర చారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు గొప్ప గొప్పగా ఎన్నో బాధ్యతలు ఉద్యోగాలు చేసి రాజకీయంగా ఎన్నో పదవులు పొంది దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేసినారన్నారు ,ప్రభుత్వ ఉద్యోగం కావాలనుకుంటున్నారు కానీ ప్రభుత్వ పాఠశాలకు పంపాలనుకోవడం లేదు ఈ ధోరణి మారాలన్నారు.ప్రతి ఒక్క ఉద్యోగస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని విజ్ఞప్తి చేసినారు.

## తమ సేవలు విశ్రాంత ఉద్యోగులకు అందించాలని కోరిక




**జయభేరి, దేవరకొండ :**

ఉద్యోగవిరమణ పొందిన రావిరాల నాగరాజు SA సోషల్ ZPHS దేవరకొండలో సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమరు పెన్షనర్స్ సంఘానికి సేవలు అందించాలని కార్యదర్శి అంకం చంద్రమౌళి, కోశాధికారి పంగనూరు లింగయ్య కోరినారు. అనంతరం వారిని శాలువతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి, సభ్యులు అప్పం వీరయ్య, గడ్డం బిక్షమయ్య, లోకేష్, కర్నాటి వెంకటేశ్వర్లు, P జెశాంసన్ అన్ని పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లైఫ్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పైన అవగాహన సదస్సు



**జయభేరి, దేవరకొండ :**

ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (A) దేవరకొండ, టి ఎస్ కే సి విభాగం ఆధ్వర్యంలో రిలయన్స్ ఫౌండేషన్ ,మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ తో కలిసి కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ B. మధు, లైఫ్ స్కిల్స్, ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమావత్ రవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ కేసి కోఆర్డినేటర్ సి.లింగమయ్య, మెంటార్ ఆర్. శివకృష్ణ, మెంబర్ యాదయ్య, రికార్డ్ అసిస్టెంట్ జగతి, తదితరులు పాల్గొన్నారు.

## VDS ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం




**జయభేరి, దేవరకొండ :**

ఉపాధ్యాయుల దినోత్సవన్ని పురస్కరించుకొని ఘనంగా జరుపుకున్నా విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ (VDS) ద్వారా ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విలేజ్ డెవలప్ మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో దేవరకొండ లో గల VDS ఆఫిస్ లో కంప్యూటర్ మాస్టర్ N రవి సార్ కి ,టైలరింగ్ మాస్టర్ N. శాంతి కి ,బ్యూటీషన్ మాస్టర్ K కవిత కి, బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహిత లావుడియా బాషా చౌహన్ ముగ్గురికి విద్యార్థుల సమక్షంలో ఘనంగా సన్మానం చేయడం జరిగినది.

## వినాయక మండపం వద్ద అన్నప్రసాద వితరణ



**జయభేరి, తుర్కపల్లి, సెప్టెంబర్ 04:**

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ట్యాంక్ నగర్ యూత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆకుల శ్రీనివాస్, పలుగుల రజిని కుమార్, ఆకుల మహేష్, పలుగుల రాజు, పరుగుల దుర్గాప్రసాద్ ,పరుగుల శివకుమార్, కాసుల సాయికుమార్, గడ్డమీది మధుల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తింటి సురేష్ , పలుగుల రాజు పలుగుల శ్రీకాంత్ ,పలుగుల మధు ,నీలం నరేష్ పలుగుల అనిల్ కుమార్, పంచేదుల సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపుపై హర్షం వ్యక్తం చేసిన వ్యాపారస్తులు

- వ్యాపారులతో మాట్లాడిన బిజెపి నేతలు విష్ణు వర్ధన్ రెడ్డి, అందె బాబయ్య



**జయభేరి, షాద్ నగర్, సెప్టెంబర్ 04 :**

జీఎస్టీ తగ్గింపు పై హర్షం వ్యక్తం చేసిన వ్యాపారస్తులు, ప్రజలు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతులు వాడే వివిధ ఎరువులపై, వ్యవసాయ పనిముట్లపై, ప్రజలు వాడే ధీర్ఘకాలిక వ్యాధుల మందులపై, క్లాత్ స్టోర్స్, నిత్యావసరాల వస్తువులపై జివస్టి తగ్గింపుపై వివిధ రంగాల ప్రజలు సంతోషం వ్యక్తం చేయడం జరిగిందని షాద్ నగర్ బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అంది బాబయ్య అన్నారు. జివస్టి తగ్గింపు సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని డాక్టర్స్, మెడికల్ షాప్ లు, కిరాణ షాప్ లు, క్లాత్ స్టోర్స్ షాప్ యజమానులను కలిసి జి ఎస్టి తగ్గింపుపై చర్చించడం జరిగింది. జివస్టి తగ్గింపు వల్ల పలు రంగాల వ్యాపారస్థులు సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. జివస్టి తగ్గించినందుకుగాను నరేంద్ర మోదీకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ కుమార్, కక్కునూరి వెంకటేష్ గుప్త, మురళి, విజయ పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గులాబీలో ఆరని చిచ్చు




**జయభేరి, హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

బీఆర్ఎస్ నేతలు, పార్టీని వీడిన కవిత వర్గం మధ్య ఇప్పుడు మాటల యుద్ధం సాగుతోంది. ఈ రెండు వర్గాలు ఈ అంతర్గత సంక్షోభానికి కారణం ఆ ఒక్కరేనంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఆ ఒక్కరు ఎవరో తెలుసా? బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక ఉన్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆరోపణలు చేస్తున్నారు. కేసీఆర్ కుటుంబాన్ని, పార్టీని చీల్చడానికి హరీశ్ రావురేవంత్ రెడ్డి కలిసి కుట్రలు పన్నుతున్నారని కల్వకుంట్ల కవిత ఆరోపిస్తుంటే, రేవంత్ వ్యూహంలో భాగంగానే కవిత వ్యవహరిస్తోందని గులాబీ నేతలు ప్రత్యారోపణ చేస్తున్నారు. రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నా, ఇద్దరూ లక్ష్యం చేసుకుంది మాత్రం సీఎం రేవంత్ రెడ్డినే కావడం విశేషం.భారత రాష్ట్ర సమితిలో అంతర్గత సంక్షోభం రావడానికి సీఎం రేవంత్ రెడ్డినే కారణమని గులాబీ నేతలు ఆరోపిస్తున్నారు. కల్వకుంట్ల కవితను పావుగా వాడుకుని బీఆర్ఎస్లో చిచ్చుపెడుతున్నారని చెబుతున్నారు. ఆమె తన పదవికి రాజీనామా చేసి మీడియా సమావేశంలో మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. రేవంత్ కనుసన్నల్లోనే నడుస్తూ కవిత పార్టీ ముఖ్య నేతలైన హరీశ్ రావు, సంతోష్లపై విమర్శలు చేశారని ఆ పార్టీ నేతలు నిరంజన్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి వంటి కీలక నేతలు ఆరోపిస్తున్నారు. పార్టీని అంతర్గతంగా బలహీనపరిచి, కాంగ్రెస్ బలపడేలా వ్యూహం పన్నారని, అందులో భాగమే కవిత చేస్తున్న ఆరోపణలని చెబుతున్నారు. ఇదంతా సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ పన్నాగంలో భాగమేనని గులాబీ నేతలు చెబుతున్నారు. కవిత తన రాజకీయ జీవితాన్ని పటిష్టం చేసుకోవడానికి రేవంత్ సాయం చేస్తున్నారని, ఇది ఓ రహస్య రాజకీయ ఆపరేషన్గా బీఆర్ఎస్ నేతలు తమ అంతర్గత సంభాషణల్లో చర్చిస్తున్నారు. అందులో భాగంగానే బీఆర్ఎస్లో కీలక నేత అయిన హరీశ్ రావును టార్గెట్ చేస్తూ కవిత మాట్లాడటం వెనుక ఉన్న రహస్య ఎజెండా ఇదేనని విశ్లేషిస్తున్నారు.బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను కవిత వర్గం ఖండిస్తోంది. ఒకే ఫ్లైట్లో సీఎం రేవంత్ రెడ్డి, హరీశ్ రావు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగానే హరీశ్ రావు రేవంత్ రెడ్డికి లొంగిపోయారని కల్వకుంట్ల కవిత నేరుగా ఆరోపణలు చేశారు. ఇది నిజమా కాదా తేల్చి చెప్పాలని అటు హరీశ్ రావును, ఇటు రేవంత్ రెడ్డిని కవిత ప్రశ్నించారు. పార్టీని చీల్చడంలో భాగంగానే తనపై కుట్రలు చేశారని కవిత చెప్పుకొచ్చారు. తన ప్రాబల్యం పెంచుకోవడానికే హరీశ్ రావు పార్టీలో ముఖ్యులైన వారిని టార్గెట్ చేస్తున్నారని, అందులో భాగంగానే కవితను పక్కకు తప్పించారని, రేపో మాపో కేటీఆర్, కేసీఆర్లకు కూడా ఈ కుట్రల సెగ తగులుతుందని కవిత వర్గం ఆరోపిస్తోంది. 2018లో హరీశ్ రావు కొద్దిమంది ఎమ్మెల్యే అభ్యర్థులకు పార్టీకి తెలియకుండా నిధులు సమకూర్చారని, ఇప్పుడు అదే రీతిలో వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. వై.ఎస్. హయాంలో కూడా పార్టీకి తెలియకుండా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిని కలిసి వచ్చారని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న రహస్య ఒప్పందం వల్లే పార్టీలో ఈ సంక్షోభం నెలకొందని కవిత వర్గం ఆరోపిస్తోందిఅయితే బీఆర్ఎస్ అంతర్గత సంక్షోభం వెనుక తన పేరు రావడంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఇలాంటి వారి వెనుక తాను ఉన్నానని చౌకబారు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనకు అలాంటి అవసరం లేదని అన్న రేవంత్, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి ద్వారా వచ్చిన సొమ్ముల పంపకాల్లో వచ్చిన తేడాల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యానించారు. ఒకరిపై ఒకరు యాసిడ్ దాడులకు దిగుతున్నారని రేవంత్ ఎద్దేవా చేశారు.అయితే గత కొద్ది రోజులుగా బీఆర్ఎస్లో జరుగుతున్న అంతర్గత పరిణామాలకు బాధ్యులు మీరంటే మీరని అటు బీఆర్ఎస్ నేతలు, ఇటు కవిత వర్గం ఆరోపణలు చేసుకుంటున్నా, సీఎం రేవంత్ రెడ్డి పేరు మధ్యలో రావడం ఒక కొత్త కోణంగా చెప్పవచ్చు.



## చెవిరెడ్డి ఇంట్లో కీలక సమాచారం

**జయభేరి, తిరుపతి, సెప్టెంబర్ 4:**

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దూకుడు పెంచింది. మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నివాసంతో పాటు చిత్తూరు వైసీపీ ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి ఇంట్లో సిట్ సోదాలు నిర్వహించింది. తిరుపతి సమీపంలోని తుమ్మలగుంటలో 20 మంది సిబ్బందితో ఈ తనిఖీలు జరిగాయి. ఈ కేసులో ఇప్పటికే చెవిరెడ్డిని అరెస్ట్ చేసిన సిట్ , తాజా సోదాలతో మరింత ఆధారాలు సేకరించే ప్రయత్నంలో ఉంది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇంట్లో సిట్ బృందం బుధవారం తెల్లవారుజామున సోదాలు ప్రారంభించింది. 20 మంది సిబ్బందితో కూడిన ఈ బృందం, తుమ్మలగుంటలోని చెవిరెడ్డి నివాసంలో డాక్యుమెంట్లు, ఎలక్ట్రానిక్ డివైస్లు, ఇతర కీలక ఆధారాల కోసం తనిఖీలు నిర్వహించింది.

ఈ కేసులో చెవిరెడ్డి A38 గా ఉన్నాg. గతంలో బెంగళూరు విమానాశ్రయంలో శ్రీలంకకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా అతన్ని సిట్ అరెస్ట్ చేసింది. అతనితో పాటు వెంకటేష్ నాయుడ్ని కూడా అరెస్టు చేశారు. తాము బిజినెస్ కోసం వెళ్తూంటే అరెస్టు చేశారని చెవిరెడ్డి అంటున్నారు. సిట్ వర్గాల సమాచారం ప్రకారం, మద్యం కుంభకోణంలో సుమారు 250300 కోట్ల రూపాయల నగదు ఎన్నికల ఖర్చుల కోసం రాజ్ కాసిరెడ్డి ద్వారా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వారా చెలామణి చేశారు. 2024 ఎన్నికల సమయంలో జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు చెక్పోస్ట్ వద్ద 8 కోట్ల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్న ఘటన ఈ కేసులో కీలక ఆధారంగా మారింది. సిట్ ఇప్పుడు ఈ సోదాల ద్వారా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన మరిన్ని ఆధారాలను సేకరించే పనిలో ఉంది. అదే సమయంలో, చిత్తూరు వైసీపీ ఇంచార్జ్ విజయానంద్ రెడ్డి నివాసంలోనూ సిట్ సోదాలు చేపట్టింది.

ఈ కేసులో విజయానంద్ రెడ్డి పాత్రపై సిట్ అనుమానాలు వ్యక్తం చేస్తోంది. అతని ఇంట్లో డాక్యుమెంట్లు, ఫైనాన్షియల్ రికార్డులు, ఎలక్ట్రానిక్ డివైస్లను సిట్ బృందం పరిశీలిస్తోంది. విజయానందరెడ్డి గత ఎన్నికల్లో చిత్తూరు నుంచి పోటీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఆరణి శ్రీనివాసులుకు టిక్కెట్ నిరాకిరంచి ఆయనకు చాన్స్ ఇచ్చారు. ఆయనపై ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు ఉండటంతో అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ సోదాలు మద్యం కుంభకోణంలో విజయానంద్ రెడ్డి సంబంధాలను బయటపెట్టే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. సిట్ ఈ కేసులో మరింత లోతుగా విచారణ జరుపుతోంది. చెవిరెడ్డి, విజయానంద్ రెడ్డిల నివాసాల్లో సేకరించిన ఆధారాలను విశ్లేషించి, వారి ఆర్థిక లావాదేవీలను పరిశీలిస్తోంది. ఈ సోదాలు కేసులో కీలక మలుపు తీసుకురావచ్చని, ఇతర రాజకీయ నాయకులు, అధికారుల పాత్ర కూడా బయటపడవచ్చని సిట్ వర్గాలు తెలిపాయి. త్వరలో మరో అనుబంధ చార్జిషీట్ను సిట్ దాఖలు చేసే అవకాశం ఉంది.

